# నకిలీ గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్

**ఒకరు అరెస్ట్ ఇద్దరిని పట్టుకుంటాం**

**రాజన్న సిరిసిల్ల, జగిత్యాల,కరీంనగర్ జిల్లాలో 60 కి పైగా మంది బాధితులు.**

**నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 24: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల అడ్డబోర్ తండా గ్రామానికి చెందిన అజ్మీరా కిషన్ అనే వ్యక్తి తన ఇద్దరి స్నేహితులతో ఆర్మేనియం దేశంలో లక్షల్లో జీతాలతో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి గల్ఫ్ దేశాలకు పంపకుండా మోసాలకు పాల్పడుతున్నా అజ్మీరా కిషన్ ను అరెస్ట్ చేసినట్టు జిల్లా ఎస్పీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అజ్మీరా కిషన్ అనే వ్యక్తి రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కోల కృష్ణం రాజు అనే వ్యక్తి ని ఉపాధి నిమిత్తం అర్మేనియా అక్కడి నుండి రష్యా దేశానికి పంపిస్తా అని నెలకు లక్ష జీతం వస్తుందని మాయమాటలు చెప్పి అర్మేనియా దేశానికి పంపించడానికి 4,50,000/- రూపాయలు ఖర్చు అవుతుందని,అవి కట్టిన నెల రోజుల లోపు అర్మేనియా దేశానికి పంపిస్తానని చెప్పగా, పెగ్గెర్ల కి చెందిన తేలు రంజిత్ అనే వ్యక్తి వద్ద 7,50,00/-,మెట్ పల్లి కి చెందిన గరిపెల్లి శశిధర్ వద్ద 6,50,000/-, నరేష్ అంబారిపేట వద్ద 4,70,000/- ఆత్మకూరు కి చెందిన పుప్పాల సందీప్ వద్ద 7,50,000/- ముత్రిమాడు కి చెందిన అమరకొండా అనిల్ వద్ద 4,30,000/-, మల్లేష్ వద్ద 4,50,000/- ,మెట్ పల్లి కి చెందిన గుంటుగా రాజేష్ వద్ద 2,50,000/- తీసుకొని వారికి విసిట్ విజాలు ఇచ్చి ఆర్మేనియం దేశం పంపి అక్కడ మూడు నెలలు ఉంచుకొని ఎలాంటి పని చూపించకుండా , అక్కడ ఎలాంటి వసతులు కల్పించకుండా అజ్మీర కిషన్, సేపూరి తిరుపతి , కాల్వ ఉమా మహేష్ అనే ముగ్గురు వ్యక్తులు మోసాలకు పాల్పడగా కోల కృష్ణం రాజు పిర్యాదు మేరకు రుద్రంగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అజ్మీర కిషన్ ను అరెస్ట్ చేయడం జరిగిందని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాలో అజ్మీరా కిషన్, సేపూరి తిరుపతి , కాల్వ ఉమా మహేష్ చేతిలో మోసపోయిన బాధితులు 60 కి పైగా ఉన్నారని వారు మీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయాలని తెలిపారు.

ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడుతామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకోవడానికి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411, దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.



## బ్యాంక్ మేనేజర్‌కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు, ఐకెపి సిఎలు

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 24:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట లోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కు ఇటీవల బ్రాంచ్ మేనేజర్ గా మెట్ పల్లి నుండి బదిలీ పై వచ్చిన శ్రావణ లక్ష్మి నీ స్థానిక మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటకు చెందిన సిఏ లు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ బ్రాంచ్ మేనేజర్ గా పనిచేసిన పి సురేష్ బాబు హైదారాబాద్ కు బదిలీ పై వెళ్లగా ఆయన స్థానంలో శ్రావణ లక్ష్మి బదిలీ పై ఇక్కడికి వచ్చారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గా మెట్ పల్లి నుండి బదిలీ పై వచ్చిన ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ ప్రారంభం అయినప్పటి నుండి తొలి మహిళా మేనేజర్ కావడం విశేషం. ఒగ్గు బాలరాజు యాదవ్ వెంట కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య గారి తిరుపతి గౌడ్,ఐకెపి సిఏ లు పంతులూరి వాణిశ్రీ, రేణుక, గాజుల లావణ్య లు ఉన్నారు.

## లారీని ఢీకొట్టిన బైక్.. ముగ్గురు యువకుల దుర్మరణం



సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి జిల్లాలో రోడ్డుప్రమాదం జరిగింది. కంది మండలం తునికిళ్ల తండా శివారులో జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. నాందేడ్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న లారీని వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే చనిపోయారు. మృతులను పుల్కల్ మండలం గంగోజీపేటకు చెందిన సందీప్, నవీన్, అభిషేక్‌గా గుర్తించారు. ఈ ముగ్గురూ అక్షయపాత్రలో డెలివరీ బాయ్స్‌గా పనిచేసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## భద్రాచలంలో తగ్గుముఖం పట్టిన గోదావరి



భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం 47.9 అడుగులకు తగ్గడంతో బుధవారం ఉదయం 4 గంటలకు రెండో ప్రమాద హెచ్చరికను విరమించారు. సాయంత్రం 5 గంటలకు 45.3 అడుగులకు తగ్గింది. 43 అడుగులకు తగ్గితే మొదటి ప్రమాద హెచ్చరికనూ ఉపసంహరిస్తారు. ప్రస్తుతం వరద ప్రవాహం ఉండటంతో స్నానఘాట్‌లో భక్తులను నదీ స్నానాలకు అనుమతించడం లేదు. భద్రాచలం పట్టణ శివారు కూనవరం రోడ్డులోని జాతీయ రహదారిపై మంగళవారం ఏర్పాటు చేసిన తాత్కాలిక కట్టను బుధవారం తొలగించడంతో రాకపోకలకు మార్గం ఏర్పడింది. అంతర్రాష్ట్ర బస్సులను మాత్రం ఈ మార్గంలో తిప్పడం లేదు.

## పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు .. 7 మంది అరెస్ట్

**నగదు 9,500/- రూపాయలు, రెండు ద్విచక్ర వాహనం,05 మొబైల్ ఫోన్స్, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం: సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ**



వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 24: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబిక నగర్ లో కొంతమంది ఇంట్లో డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు బుధవారం రాత్రి సమయంలో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న 07 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 9,500/-రూపాయల నగదు,07 మొబైల్ ఫోన్స్,రెండు ద్విచక్ర వాహనలు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిలో వెంకటేశం, అంబిక నగర్, రోకండ్ల జలంధర్, సంజీవయ్యనగర్, సలే%శీ%ద్రి రాజశేఖర్,గణేష్ నగర్, సిరిసిల్ల,రాపెల్లి అజయ్, సంజీవయ్యనగర్, సిరిసిల్ల, జుపెల్లి చంద్ర శేఖర్, ఆటోనగర్,సిరిసిల్ల,వేముల ప్రవీణ్, వెంకంపేట, సిరిసిల్ల, సూర వెంకటేష్,కొలనూర్ గ్రామం, కొనరాపేట్ మండలం ఉన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సులభ సంపాదనకు అలవాటుపడి కొంతమంది ఈ విధంగా చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు ఆభరణాలు, వాహనాలను తాకట్టు పెడుతూ కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నా,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిత్యం పోలీస్ ల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిరహిస్తామని ఎవరైన, గ్యాంబ్లింగ్, బెట్టింగులకు కానీ, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.మీ ప్రాంతంలో ఇటువంటివి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవి తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ వారికి, డయల్100 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**యువతకు స్ఫూర్తి కేటీఆర్**

**మాజీ ఎంపీపీ బాలాజీ రావు**

**యూత్ నాయకులు మాజీ ఎంపీటీసీ శ్యామ్**



సుల్తానాబాద్,పెద్దపెల్లి జిల్లా జూలై24(వాయిస్ టుడే) యువతకు స్ఫూర్తి యువ నాయకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఐటీ పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని బి.ఆర్.ఎస్ మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపీటీసీ సూరాశ్యామ్, లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారాధ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించిన యువ డైనమిక్ లీడర్ కేటిఆర్ అని యువతకు స్ఫూర్తిగా నిలిచి అనేక ఐటి పరిశ్రమలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసిన మహోన్నత నేత అని కొనియాడారు వేల కోట్ల రూపాయలతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలని సంకల్పంతో పరిశ్రమలను నెలకొల్పారని అంతేకాకుండా తండ్రికి తగ్గ తనయుడిగా రాణించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తిని ప్రపంచ దేశాలను సైతం మెప్పించి తెలంగాణకు పరిశ్రమలను తెచ్చిన నేత అన్నారు.యువతకు స్ఫూర్తిగా నిలిచి రానున్న రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటున అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామా రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపెల్లి గుణపతి, రేవెల్లి తిరుపతి, పసిడ్ల సంపత్, శీలం శంకర్, గొట్టం మహేష్, సాజిద్, మమ్మద్ రఫీక్,బోయిని రాజమల్లయ్య, గందే మల్లికార్జున్, సతీష్, ఆరపల్లి రాకేష్, కాంపల్లి రాజు, బైరగోని ప్రభాకర్ గౌడ్, లతోపాటు పెద్ద సంఖ్యలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..



## రెండు పడక గదుల ఇండ్లపై సమీక్ష

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూలై 24: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో రెండు పడక గదుల ఇండ్లపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. రెండు పడక గదుల ఇండ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని ఆయా మండలాల వారీగా చేపట్టిన నిర్మాణాలు ఎన్ని? పూర్తి అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయ్, పంచాయతీ రాజ్ ఈఈ భూమేశ్, ఆర్ అండ్ బీ డీఈఈ నాగరాజు, టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత సింగనాథ్, హౌసింగ్ శాఖ డీఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండ

**తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు**

**ఉన్నత విద్యాభ్యాసానికి తొలగిన అడ్డంకులు**

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జూలై 24:ఐఐటీ పాట్నాలో సీటు సాధించిన పేద విద్యార్థినికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. తన చదువు పూర్తి అయ్యే దాకా ఆర్థిక సహాయం అందించాలని సీఎంఓ ఆదేశాలు జారీ చేసింది. ఉన్నత విద్యాభ్యాసానికి అడ్డంకులు తొలగిపోయాయి. రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం గోనే నాయక్ తండాకు చెందిన బదావత్ రాములు - సరోజ దంపతులకు ముగ్గురు కూతుర్లు. ఇద్దరు డిగ్రీ పూర్తి చేసి, వ్యవసాయ పనుల్లో సహాయ పడుతున్నారు. మూడో కూతురు మధులత జేఈఈ మెయిన్ లో ప్రతిభ చూపి ఎస్టీ కేటగిరిలో 824వ ర్యాంక్ సాధించారు. పాట్నా ఐఐటీ లో సీట్ వచ్చింది. అయితే రూ. 3 లక్షల ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ఆర్థిక ఇబ్బందులను మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సీఎంఓ దృష్టికి వెళ్లింది. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆ విద్యార్థినిని హైదరాబాద్ పిలిపించారు. ఆమెకు చదువు పూర్తి చేసేందుకు కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ నుంచి నిధులు అందించనున్నారు. ఆ విద్యార్థినిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఆమె చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులకు మధులత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## రెండు గంజాయి కేసులో ముగ్గురు నిందుతుల అరెస్ట్,రిమాండ్ కి తరలింపు

**200 గ్రాముల గంజాయి,ఒక గంజాయి మొక్క స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి**

వాయిస్ టుడే ప్రతినిధి సిరిసిల్ల జిల్లా జులై 24: రెండు గంజాయి కేసులో ముగ్గురు నిందుతుల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఎస్.ఐ సుధాకర్ తో కలసి వివరాలు వెల్లడించిన సి.ఐ మొగిలి.ఈ సందర్భంగా సి.ఐ మొగిలి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలానికి చెందిన వివేక్, వేణు అనే ఇద్దరు వ్యక్తులు గంజాయి తాగడానికి అలవాటు పడి తంగళ్లపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద గంజాయి కొనుగోలు చేసి ఆ గంజాయి తాగుతూ మిగిలిన గంజాయి అమ్మడానికి వివేక్, వేణు ఇద్దరు వ్యక్తులు తంగళ్లపల్లి మండలంలోని అంబగుడి వద్దకి వస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను మంగళవారం మధ్యాహ్నం సమయంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారిని విచారించగా వారు తంగళ్లపల్లి గ్రామానికి చెందిన క్రాంతి వద్ద వారికి అవసరం ఉన్నప్పుడల్లా కొనుగోలు చేసి తాగగా మిగిలిన గంజాయి అమ్ముకుంటున్నాం అని చెప్పగా , తంగళ్లపల్లి ఎస్.ఐ సుధాకర్ తన సిబ్బందితో మంగళవారం మధ్యాహ్నం సమయంలో క్రాంతి ఇంట్లో తనిఖీ చేపట్టి అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి మొక్క స్వాధీనం చేసుకొని బుధవారం ముగ్గురు గంజాయి నిందుతులను రిమాండ్ కి తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి తెలిపారు.ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం డయల్100 లేదా టాస్క్‌ఫోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించాలని,యువత డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చుడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు.2024 సంవత్సరంలో ఈ రోజు వరకు జిల్లాలో 47 కేసులలో 121 మందిని అదుపులోకి 31.80 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.